ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 'కుడా' నిధులు

- రూ.1.53కోట్లు మంజూరు
- మంత్రి పొన్నంకు మంజూరు పత్రాన్ని అందజేసిన చైర్మన్ వెంకట్రామిరెడ్డి

మంత్రి పొన్నంకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న కుడా చైర్మన్

వరంగల్, సెప్టెంబర్ 25 : ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ నిధులు మంజూరు చేసింది. హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని ఎల్కతుర్తి జంక్షన్‌ను కుడా ఆధ్వర్యంలో రూ.1.53కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. బుధవారం పరిపాలనా అనుమతుల పత్రాన్ని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సెక్రటేరియట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ రహదారులను అనుసంధానం చేయడంలో ఈ జంక్షన్ ప్రధానమైందన్నారు.

బల్దియా జేఏసీ అధ్యక్షుడిగా రమేశ్

ఎన్నికైన వారిని సన్మానిస్తున్న వివిధ సంఘాల నాయకులు

వరంగల్, సెప్టెంబర్ 25 : బల్దియా ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడిగా బొట్ల రమేశ్ ఎన్నికయ్యారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో కోర్ కమిటీ సభ్యులు జేఏసీ గౌరవ అధ్యక్షుడు బిర్రు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు బొట్ల భిక్షపతి, ఏల్పుల ధర్మరాజు బల్దియా జేఏసీ అధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బాకం సంతోష్‌కుమార్, కోశాధికారిగా కట్కూరి సజ్జన్ రాజు, కార్యదర్శిగా బానోత్ బాలు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాజారపు భాస్కర్, పుల్లా రమేశ్, సీఐటీయూ నాయకులు జన్ను ప్రకాశ్, జీవన్, ఐఎన్‌టీయూసీ నాయకులు పాశం రవి, మేకల దేవేందర్ పాల్గొన్నారు.

'సమాధుల కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి'

వరంగల్, సెప్టెంబర్ 25 : శాకరాసికుంట శ్మశానవాటికలో గ్రేటర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో సమాధులను కూల్చివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కార్పొరేషన్‌లో జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర నాయకుడు కుసుమ సతీశ్ ఆధ్వర్యంలో గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు.

Notice to show cause
(General Form) JUDGE AT NIRMAL
IN THE COURT OF THE SENIOR CIVIL
I.A. NO.70 OF 2022
IN
O.S. NO. 40 OF 2013
Between:
Koripelly Machender Reddy
.... Petitioner/ Petitioner
And
Maggidi Harish & others
... Respondents/Defendants
To,
Gande Suresh S/o. Gande Mattaiah, Aged about 57 years, Occ: Business R/o. Near Shivaalayam Vg.Madikonda Dist. Warangal.
WHEREAS the above named Petitioner filed Petition to set aside the decree Passed in O.S.No.40/2013 and to implead the petitioner in the above case. You are hereby wanted to appear in this court in person or by pleader duly instructed on the 17th day of October 2024 at 10.30 AM to show cause of against the application, failing which the said application will be heard and determined exparty.
By the oder of the court dt. 12.08.2024
Sd/- JANARDHAN REDDY
B.COM.LLB.,Advocate, Nirmal.

నేడు సీపీఐ ధర్నా

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 25 : సిద్దిపేట-ఎల్కతుర్తి హైవే నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం కొత్తపల్లి పెద్దమ్మ గుడి వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

విధుల్లో చేరిన ఎంఈవో

ఆత్మకూరు, సెప్టెంబర్ 25 : మండల విద్యాశాఖాధికారిగా నక్క విజయ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అక్కంపేట హైస్కూల్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు ప్రభుత్వం ఎంఈవోగా ఉద్యోగోన్నతి కల్పించింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, **GANDRA UMARANI** W/o Narayana Rao Pamera, R/o H.No. 7-32, Bollonipalli, Post: Gatlanarsingapur, Mdl Bheemadevarapally, Dist.: Hanamkonda - 505497. Declare that I Changed my name from **GANDRA UMARANI** to **PAMERA UMARANI**
NTW-000

CHANGE OF NAME
★ I, **THOTA SHIVA KUMAR** (New Name), previously called **THOTA SHIVA** (Old Name), and R/o H.No. 33-5-65/116, Adarsha Colony, Laxmpur, Thimmapur Haveli, Khila Warangal Mdl, Warangal Dist.-506005. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **MOHAMMED YAQUB,** S/o. **ABDUL HAMEED,** R/o. H.No.14-6-142, Nizampura, Warangal - 506002, Telangana, India have changed my name to **MOHAMMED YAKUB PASHA** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **SHAHNAAZ SULTANA** W/o **MOHAMMED YAKUB PASHA,** R/o. H.No.14-6-142, Nizampura, Warangal, Warangal - 506002, T.G, India have changed my name to **SHAHNAZ SULTANA** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **KOUSAR,** W/o. **MOHAMMED MUSTAFA ALI,** R/o. H.No.11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal - 506002, T.G., India have changed my name to **KOUSAR MOHAMMED** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **MUSTAFA ALI,** S/o. **SHAIK MADAR,** R/o. H.No. 11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal 506002, Telangana, India have changed my name to **MOHAMMED MUSTAFA ALI** and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ పీ ప్రావీణ్య

కాళోజీ కళాక్షేత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

హనుమకొండ, సెప్టెంబర్ 25 : ప్రముఖ ప్రజాకవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు పేరిట హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం సాయంత్రం కాళోజీ కళాక్షేత్రాన్ని బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళా క్షేత్రంలో నిర్మాణం పూర్తయిన వాటర్ ఫౌంటెన్, లాన్, ఫొటో, ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, ప్రొజెక్టర్ స్క్రీన్, సౌండ్ సిస్టం, విద్యుద్దీపాలు, వేదిక, కళాకారుల మేకప్ రూమ్, ర్యాంప్ లైట్స్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఏర్పాట్లకు సంబంధించిన పనులపై పలు సూచనలు ఇచ్చారు. ప్రారంభోత్సవం రోజు నిర్వహించే కార్యక్రమాల ఏర్పాట్ల వివరాలను కుడా పీవో అజిత్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీవో వెంకటేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం రోజు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట కుడా ఈఈ భీమ్ రావు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

చుక్కా సత్తయ్య పేరుపెట్టాలి

హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రానికి డాక్టర్ చుక్క సత్తయ్య పేరుపెట్టాలని కురుమ సంఘం నాయకులు, ఒగ్గు కళాకారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ కురుమ సంఘం నాయకులు కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు చేవెళ్ల సంపత్, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేశ్, ఒగ్గు బీర్ల సంఘం అధ్యక్షుడు ధర్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒగ్గు రవి, కురుమ సంఘం ఉపాధ్యక్షుడు ఒగ్గు మధు, చుక్క సత్తయ్య వారసుడు ఒగ్గు ఆంజనేయులు పాల్గొన్నారు.

వృద్ధుల కేసులను పరిష్కరించాలి

తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం- 2007 ప్రకారం పెండింగ్‌లో ఉన్న కేసులను ఆర్డీవోలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నేపథ్యంలో కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నుంచి అక్టోబర్ ఒకటి వరకు నిర్వహించే కార్యక్రమాల వివరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులపాటు నిర్వహించే పలు కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధులకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకరోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించాలని సూచించారు. అనంతరం వయోవృద్ధుల హక్కులను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, డీఎంహెచ్‌వో లలితా దేవి, డీఈవో వాసంతి, పరకాల ఆర్డీవో నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కారోబార్ మృతి


స్వామిరెడ్డి(ఫైల్)

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 25 : మండలంలోని పెంచికల్‌పేట పంచాయతీ కారోబార్ మామిడి స్వామిరెడ్డి(60) అనారోగ్యంతో మృతి చెందాడు. స్వామిరెడ్డి కొన్ని రోజులుగా పలు దవాఖానల్లో చికిత్స చేయించుకుంటున్నాడు. పది రోజుల క్రితం పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఓ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య ఉమ ఉన్నారు.

పట్టుకున్న గంజాయిని చూపిస్తున్న పోలీసులు

ఉప్పల్‌లో గంజాయి పట్టివేత

కమలాపూర్, సెప్టెంబర్ 25 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో గంజాయిని పట్టుకున్నట్లు సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా తిరుగుతున్న నర్సంపేటకు చెందిన మంతోజు స్వరూప, ఉప్పల్‌కు చెందిన ఎండీ షమీమ్‌ను తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయి లభించిందన్నారు. గంజాయి విలువ రూ.17,900 ఉంటుందన్నారు. మూడు సెల్‌ఫోన్‌లు సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు, కానిస్టేబుల్ మోహన్, ప్రసన్న పాల్గొన్నారు.

డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ పులి రమేశ్

డీబీఎల్ కంపెనీ డ్రైవర్లకు పోలీసుల కౌన్సెలింగ్

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 25 : ఎన్‌హెచ్ 563 విస్తరణలో భాగంగా పనులు నిర్వహిస్తున్న డీబీఎల్ కంపెనీ వాహనదారులకు బుధవారం ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. సంస్థలో పని చేసే టిప్పర్లు, వివిధ వాహనాల డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో డ్రైవర్లను, వర్క్ సూపర్‌వైజర్లను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. టిప్పర్లలో కెపాసిటీకి మించి మొరం తరలించొద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్కతుర్తి/దామెర, సెప్టెంబర్ 25 : ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, ఏపీఎం రవీందర్, ఏపీవో అనిత, ఈసీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు. దామెరలో స్వచ్ఛతాహీ సేవ ప్రోగ్రాంలో భాగంగా క్రీడా పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే, ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఏపీవో శారద పాల్గొన్నారు.

'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితం స్ఫూర్తిదాయకం'

వరంగల్, సెప్టెంబర్ 25 : పండిట్ దీన్‌దయాళ్ జీవితం స్ఫూర్తిదాయకమని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. బుధవారం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని హంటర్ రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొలను సంతోష్‌రెడ్డి, నర్మెట్ట శ్రీనివాసరావు, కందగట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

వాహనాల మరమ్మతులను త్వరగా చేయాలి

- ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి
- వెహికిల్ షెడ్ పరిశీలన


బాలసముద్రంలోని వెహికిల్ షెడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి

వరంగల్, సెప్టెంబర్ 25 : వెహికిల్ షెడ్‌కు వచ్చే వాహనాల మరమ్మతులను జాప్యం చేయకుండా వెంట వెంటనే చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బాలసముద్రంలోని వెహికిల్ షెడ్‌ను పరిశీలించారు. కాగా, షెడ్‌కు సరైన రోడ్డు లేకపోవడం వల్ల వాహనాలు లోపలికి వచ్చేందుకు ఆలస్యం అవుతున్నదని సిబ్బంది వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెహికిల్ షెడ్‌లో సీసీ రోడ్డు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. వాహనాల ఆలస్యంతో బాలసముద్రం రోడ్డులో స్వచ్ఛ ఆటోలు, కంపాక్టర్లు బారులు తీరి నిలువడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో చెత్త డంపింగ్ కోసం స్వచ్ఛ ఆటోలు వచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గం చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పోతననగర్‌లోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, డీఈ సంతోష్‌బాబు, ఎలక్ట్రికల్ ఏఈ సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల్లో నాణ్యత పాటించాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి


మాట్లాడుతున్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 25 : ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో తోషిబా కంపెనీ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్, ప్రైవేట్ ఎస్పీఎం షెడ్ల నిర్వాహకులు, సిబ్బందికి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, స్కిల్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల అనంతరం అవి మళ్లీ ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వైండింగ్‌లో ఏమైనా సమస్య ఉందా, ఆయిల్ ఫిల్టర్‌లో డస్ట్ ఉందా అని చూడడం, మాయిశ్చర్ లేకుండా, కోర్‌లో చిప్పింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలో డిపార్ట్‌మెంట్, ప్రైవేట్ ఎస్పీఎం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, ప్రతి జిల్లాకు మోడల్ ఎస్పీఎం షెడ్‌ను సైతం నెలకొల్పుతామన్నారు. మెరుగైన, నాణ్యమైన రిపేర్లు పెరగడానికి ప్రైవేట్ ఎస్పీఎం షెడ్‌ల నిర్వాహకులను వివిధ కంపెనీలు చేస్తున్న మరమ్మతులపై అధ్యయనానికి పంపిస్తామన్నారు. ప్రతి జిల్లాల్లో స్కిల్ డిపార్ట్‌మెంట్, శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 29 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. నాణ్యమైన రిపేర్లతో వినియోగదారులకు మేలు చేకూరుతుందని, అలాగే, సంస్థకు ఆర్థికభారం తగ్గుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ సదర్‌లాల్, ఇన్‌చార్జి డైరెక్టర్(ఆపరేషన్స్) మధుసూదన్, సీజీఎంలు కేఎన్ గుట్ట, జీఎం అన్నపూర్ణ, హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల వాడకం ప్రమాదకరం

- డీఎంహెచ్‌వో లలితాదేవి
- టొబాకో ఫ్రీ యూత్ 2.0 ప్రారంభం

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

వరంగల్, సెప్టెంబర్ 25 : పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని డీఎంహెచ్‌వో లలితాదేవి అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన టొబాకో ఫ్రీ యూత్ 2.0 కార్యక్రమాన్ని హనుమకొండ బస్‌స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్లు, పీహెచ్‌సీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్యాధికారులు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తారన్నారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి సయ్యద్ అహ్మద్, ఇన్‌చార్జి హెచ్ఎం వాణి, హెల్త్ సూపర్‌వైజర్ రాంచందర్, విప్లవ్, సోషల్ వర్కర్ నరేశ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్టులే కీలకం..

ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకమని డీఎంహెచ్‌వోలు లలితాదేవి, వెంకటరమణ అన్నారు. ప్రపంచ ఫార్మాసిస్టు దినోత్సవాన్ని కార్యాలయంలో నిర్వహించారు. ఫార్మాసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఫార్మాసిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ఫార్మాసిస్టు పోస్టు త్వరలోనే ఫార్మసీ అధికారిగా మారనుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందగట్ల శరత్‌బాబు, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇన్‌చార్జి ఉప్పు భాస్కర్ రావు, నాయకులు రాపోలు సత్యనారాయణ, సతీశ్, ప్రేమ్‌సాగర్, వినాశ్ పాల్గొన్నారు.

నిత్యం పంట పొలాల్లో ఉండాలి

హనుమకొండ సబర్బన్, సెప్టెంబర్ 25 : ఏవోలు, ఏఈవోలు నిత్యం పంట పొలాల్లో ఉండాలని ఏడీఏ లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం సాయంత్రం వారితో పలివెల్పుల రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవతం చేయాలన్నారు. పంటల డిజిటలైజేషన్ చేయాలని ఏఈవోలను ఆదేశించగా తాము చేయలేమని తిరస్కరించారు. సమావేశంలో ఏవోలు లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, పద్మ, అనురాధ, ఏఈవోలు రాజు, తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పరకాల, సెప్టెంబర్ 25 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నర్సింహ, మండల క్రీడా కార్యదర్శి సరిత, ఎస్సై రమేశ్, నోడల్ ప్రధానోపాధ్యాయుడు నామని సాంబయ్య, మధు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న ఎంపీడీవో భవనం

భయాందోళనలో అధికారులు, సిబ్బంది

పెచ్చులూడుతున్న భవనం లోపలి గదులు, (ఇన్‌సెట్‌లో) దెబ్బతిన్న పిల్లర్

ఆత్మకూరు, సెప్టెంబర్ 25 : మండల పరిషత్ కార్యాలయం అక్కడక్కడా బీటలువారి ప్రమాదకరంగా మారింది. భవనం పైకప్పు పెచ్చులూడుతున్నది. దీంతో కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమావేశ గది మొత్తం శిథిలావస్థకు చేరింది. ఎంపీపీ రూంతో పాటు, మరికొన్ని గదుల పైకప్పు పెచ్చులూడుతున్నాయి. వాష్ రూం గోడలకు పగుళ్లు ఏర్పడగా, పక్కన ఉన్న మరో హాల్‌లోనే సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడం, వర్షాకాలం కావడంతో భవనం ఎప్పుడు కూలుతుందోనని అధికారులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

డివిజన్ నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటాం

సీనియర్ నాయకుడు నార్లగిరి రమేశ్

కాజీపేట, సెప్టెంబర్ 25 : బీఆర్ఎస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటామని పార్టీ సీనియర్ నాయకుడు నార్లగిరి రమేశ్ అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమీక్షలో పాల్గొనేందుకు గ్రేటర్ 47, 48, 61, 62, 63 డివిజన్లకు చెందిన పార్టీ శ్రేణులు బుధవారం భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు సుంచు కృష్ణ, గబ్బెట శ్రీనివాస్, శిరుమల్ల దశరథం, బస్వ యాదగిరి, సుంచు అశోక్, దువ్వ కనకరాజు, నయీం జుబేర్, భిక్షపతి, తేలు సారంగపాణి, సుంచు రఘురాం, రంజిత్, వెనిశెట్టి రఘు, దానం, పాము రాజేశ్, సుధాకర్, అబ్బ సాయిలు, గోపనబోయిన రాజు, పావని, సానియా ఉన్నారు.

కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

బల్దియా ఎదుట కార్మికుల ధర్నా

వరంగల్, సెప్టెంబర్ 25 : కార్పొరేషన్‌లో పని చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య మాట్లాడుతూ.. సరైన పనిముట్లు, యూనిఫామ్స్, ఆప్రాన్, గ్లౌజ్‌లు ఇవ్వక పోవడంతో మూడేళ్లుగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐడీ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం బల్దియా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బరుపట్ల మహేశ్, జన్ను ప్రకాశ్, బాబు, జీవన్, సునీత, శ్యామ్, నరేంద్రచారి, మాధవ్, కిశోర్ పాల్గొన్నారు.

నేడు పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్

వరంగల్, సెప్టెంబర్ 25 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రేటర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు సీఎంహెచ్‌వో రాజేశ్ తెలిపారు. ఇండోర్ స్టేడియంలో పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఉదయం 9 గంటలకు మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రారంభిస్తారని తెలిపారు.

రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తే చర్యలు

కాజీపేట, సెప్టెంబర్ 25 : కాజీపేట రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఇష్టారాజ్యంగా వాహనాలను పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు హెచ్చరించారు. ఆర్పీఎఫ్ స్టేషన్‌లో ఆయన బుధవారం మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్‌కు ద్విచక్ర వాహనాలు, కార్లను వేపచెట్టు, ఏటీఎం, రన్నింగ్ రూం తదితర ప్రాంతాల్లో పార్కింగ్ చేస్తున్నారన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించకుంటే రైల్వే యాక్టు ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైస్ మిల్లును పరిశీలించిన పోలీసులు

రైస్‌మిల్లులో వివరాలు సేకరిస్తున్న సీఐ రమేశ్, ఎస్సై రాజ్‌కుమార్

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 25 : సీఎంఆర్ ధాన్యం విషయంలో అవకతవకలకు పాల్పడిన పెంచికల్‌పేట శివారులోని శ్రీబాలాజీ రైస్‌మిల్లును బుధవారం ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్, ఎస్సై గోదారి రాజ్‌కుమార్ పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ మిల్లుపై దాడులు చేసి సీఎంఆర్ ధాన్యంలో మిల్లు యజమాని రవీందర్‌రెడ్డి భారీగా అవినీతికి పాల్పడినట్లు తేల్చారు. సుమారు రూ. 7.50 కోట్ల ధాన్యం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సదరు రైస్‌మిల్లు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు సిఫారసు చేశారు. దీంతో బుధవారం సీఐ, ఎస్సైలు మిల్లును సందర్శించి వివరాలు సేకరించారు. మిల్లు యజమాని అందుబాటులో లేకపోవడంతో గుమస్తాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లు యజమానిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సోషల్ స్టడీస్ ల్యాబ్ ప్రారంభం

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస్

దామెర, సెప్టెంబర్ 25 : మండలంలోని ఊరుగొండ ప్రభుత్వ హైస్కూల్ సోషల్ స్టడీస్ ల్యాబ్‌ను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజంలో వస్తున్న మార్పులను అవగతం చేసుకుంటూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచర్ల గణపతి సేకరించిన నాణేలు, బోధనాభ్యాస పరికరాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్, ఎంఎన్‌వో జుమ్మానాయక్, సీఆర్పీలు నరేశ్, రాజు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు

ఆత్మకూరు, సెప్టెంబర్ 25 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. బుధవారం గూడెప్పాడ్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 35 మంది పిల్లలకు వైద్యాధికారులు స్పందన, నర్సింగ్‌రావు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో ఐదుగురు పిల్లలను ఎన్ఆర్‌సీకి రెఫర్ చేశా. మిగిలిన 30 మంది స్వల్ప బరువు తక్కువ పిల్లలని, మెడిసిన్స్, పోషకాహారంతో నార్మల్ బరువుకు తీసుకురావచ్చునని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత, ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, రాజేశ్వరి, చంద్రకళ, ఆశ కార్యకర్తలు సంధ్య, విజయ పాల్గొన్నారు.

బరువు తక్కువ పిల్లలను గుర్తించాలి

శాయంపేట, సెప్టెంబర్ 25 : బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి తగిన పోషకాలు అందించాలని శాయంపేట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయికృష్ణ అన్నారు. శాయంపేట అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సూర్‌వైసింగ్ సప్లిమెంటరీ ప్రోగ్రాం(ఎస్ఎస్ఎఫ్‌పీ) నిర్వహించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ విజయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.